# గాయని రాధిక శర్మకు ఆత్మీయ సత్కారం



వివేక్ నగర్, మే 19 (ఆంధ్రప్రభ) : రాధికా సప్తస్వర రాగ వర్షిణి సంస్థ ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో సినీ నేపథ్య గాయని పి.సుశీల అవార్డు గ్రహీత, మధుర గాయని రాధికశర్మకు ఆత్మీయ సత్కార సభను నిర్వహించారు. ఈసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కళా సేవక్ అవార్డు గ్రహీత వడ్లకొండ వెంకట్ రావు మాట్లాడుతూ... స్వయంకృషితో గానరంగంలో అంచెలంచెలుగా ఎదిగి రాధిక శర్మ మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. రాధిక శర్మ కేవలం గాయని మాత్రమే కాకుండా ఉత్తమ ఆర్గనైజర్ మంచి గుర్తింపు పొందారని ఆయన పేర్కొన్నారు. శ్రీనివాస్ విస్సంరాజు తదితరులు సభలో పాల్గొన్నారు గాయని రాధిక శర్మను సభలో పాల్గొన్న అతిథులు ఘనంగా సత్కరించారు. తనకు జరిగిన సత్కారానికి సభాముఖంగా గాయని రాధికశర్మ కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా జరిగిన సినీ సంగీత విభావరిలో గాయనీ గాయకులు రాధిక శర్మ, శశిరేఖ, ఆనంద లక్ష్మీ, అనూష, సీత, గంగు సౌమ్య, స్వాతి, రమణారెడ్డి, విజయ కుమార్, వెంకటేశ్వర్లు, దయాకరరావు, రాధాకృష్ణ మూర్తి, లంక ప్రసాద్, శ్రీనివాస్, సంతోష్, ఫణీంద్ర, నారాయణ రావు, ప్రదీప్ చంద్ర వీరంతా సినీ నేపథ్య గాయనీ గాయకులు సుశీల, జానకి, చిత్ర, వాణీ జయరాం, ఘంటసాల, బాలు, జేసుదాసు, రామకృష్ణ తదితరులు పలు తెలుగు చిత్రాల్లో గానంచేసిన పలు యుగళ ఏకగళ గీతాలను మధురంగా ఆలపించారు. సుమారు మూడున్నర గంటల పాటు హాయిగా సాగిన ఈ సినీ సంగీత విభావరికి పురాణం మూర్తి కరవోకె సహకారం అందించారు. తమ సంస్థ ఆశయాలు గురించి గాయని రాధిక శర్మ వివరించారు.

## మైదాన్ సాఫ్ ప్రచారంపై డాక్యుమెంటరీని ప్రసారం చేయనున్న డిస్కవరీ ఛానల్

హైదరాబాద్, మే 19 (ఆంధ్రప్రభ) : ప్రపంచంలో అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఒకటైన మహా కుంభ్ 2025లో వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్‌ను పునర్నిర్వచించటంలో సహాయపడిన కోకా-కోలా ఇండియా ప్రతిష్టాత్మక కార్యక్రమం మైదాన్ సాఫ్ గురించి మే 19, 2025న సాయంత్రం 7 గంటలకు డిస్కవరీ ఛానెల్‌లో, డిస్కవరీ ప్లస్ లో మే 20వ తేదీన డాక్యుమెంటరీ ప్రసారం కానుంది. ఈసందర్భంగా కోకా-కోలా ఇండియా - నైరుతి ఆసియా కోసం ప్రజా వ్యవహారాలు, కమ్యూనికేషన్లు, స్థిరత్వాలిటీ ఉపాధ్యక్షురాలు దేవయాని ఆర్.ఎల్ రాణా మాట్లాడుతూ... ఉద్దేశ్యాన్ని ప్రభావంగా మార్చడంలో తమ నిబద్ధతను మైదాన్ సాఫ్ ప్రతిబింబిస్తుందన్నారు. మరింతగా పునర్వినియోగపరచదగిన ప్యాకేజింగ్‌ను రూపొందించడం, పదార్థాల వినియోగాన్ని పెంచడం, విస్తృత స్థాయిలో సేకరణకు మద్దతు ఇవ్వడం అనే తమ లక్ష్యాల కోసం తాము పని చేస్తున్నప్పుడు, మైదాన్ సాఫ్ వంటి కార్యక్రమాలు స్థానికంగా, సాంస్కృతికంగా అవగాహన పెంచడానికి సహాయపడతాయన్నారు. వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ దక్షిణాసియా ప్రకటనల ఆదాయాల అధిపతి తనజ్ మెహతా మాట్లాడుతూ... మార్పును ప్రేరేపించటంలో కథనం శక్తిని తాము నమ్ముతామన్నారు. ఈ డాక్యుమెంటరీలో మహాకుంభ్ 2025లోస్పెషల్ డ్యూటీలో ఉన్న ఐఎఎస్ అధికారిణి ఆకాంక్ష రాణా కనిపిస్తారు. ఆమె మాట్లాడుతూ... ప్రతిరోజూ దాదాపు 1 నుండి 2 కోట్ల మంది కుంభ్‌ను సందర్శించేవారు, 500 నుండి 600 మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాలను ఉత్పత్తి చేసేవారన్నారు. కోకా-కోలా ఇండియా వంటి ప్రైవేట్ కంపెనీలు ముందుకు వచ్చి ఇంతటి భారీ కార్యక్రమానికి మద్దతు ఇవ్వడం సంతోషంగా వుందన్నారు.

# సైబరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్‌లో డోరేమాన్ మీట్ అండ్ గ్రీట్

హైదరాబాద్, మే 19 (ఆంధ్రప్రభ) : సైబరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్‌లో జరిగిన డోరేమాన్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం అద్భుతమైన విజయాన్ని సాధించింది. వందలాది కుటుంబాలు, చిన్నారులకు మరపురాని జ్ఞాపకాలను ఇది తీసుకువచ్చింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో, పిల్లలు తామిష్టపడే పాత్రలు డోరేమాన్, నోబితాను దగ్గరగా కలిసే అరుదైన అవకాశాన్ని పూర్తిగా ఆస్వాదించారు. ఈ మీట్ అండ్ గ్రీట్




సెషన్‌లు చిరునవ్వులు, కౌగిలింతలు, లెక్కలేనన్ని ఫోటోలతో నిండిపోయాయి. ఇందులో ముఖ్యంగా క్యారెక్టర్ మీట్ అండ్ గ్రీట్: డోరేమాన్, నోబితాలు పలు ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకర్షించారు. అన్ని వయసుల అభిమానులను ఆనందపరిచారు. అలాగే ఇంటరాక్టివ్ యాక్టివిటీ జోన్... సృజనాత్మకత, బృంద కృషిని ప్రోత్సహించే కలరింగ్ స్టేషన్లు, సరదాగా నిండిన పజిల్-సాల్వింగ్ గేమ్‌లలో పిల్లలు నిమగ్నమై ఉన్నారు. టిమ్ హార్టన్స్‌చే డోనట్ డెకర్ వర్క్‌షాప్... వారాంతానికి రుచికరమైన సృజనాత్మక మలుపును జోడిస్తూ, టిమ్ హార్టన్స్ ఒక ఆచరణాత్మక డోనట్ డెకర్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. పిల్లలు తమ సొంత డోనట్‌లను రంగురంగుల టాపింగ్స్‌తో అలంకరించుకునే అవకాశం ఇక్కడ లభించింది. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. మాల్‌లో అత్యంత ఆకర్షణీయమైన కుటుంబ-స్నేహపూర్వక వారాంతాల్లో ఒకటిగా దీనిని నిలిపారు.


**CHANGE OF NAME**

I, Mr VIBOOTHI LAXMAN RAJ S/o Viboothi Laxmaiah aged about 43 Years, permanent address R/o Flat No.302 Batchu Bayasaki Towers Satya Sai Enclave Old Bowenpally Sec-bad 500011 TG, India. I am here declare that my daughter name from V. Vaishnavi D/O Mr V.Laxman Raj and Mrs V. Laxmi Raj (Old name) to **Viboothi Vaishnavi D/o Mr Viboothi Laxman Raj** and Mrs Viboothi Laxmi Raj **(New name for all purpose)**

**గౌరవనీయ రుణ రికవరీ ట్రిబ్యునల్ -III సమక్షంలో, చెన్నై (6వ అంతస్తు, అదనపు కార్యాలయ భవనం, శాస్త్రి భవన్, హాడోస్ రోడ్, చెన్నై-600 006)**

**ఓ.ఎ నెం. 44 ఆఫ్ 2025**

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** రిటైల్ అసెట్స్ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్, ఎంఆర్‌సి నగర్, నెం.4, శాంథోమ్ హై రోడ్, మైలాపూర్, చెన్నై-600004 దీని చీఫ్ మేనేజర్ శ్రీ రుత్రమూర్తి డి ద్వారా ప్రాతినిధ్యం వహించబడినది. **...దరఖాస్తుదారు**

-వర్సెస్-

1. **శ్రీ మరియా అంటోనీ రాజా తండ్రి శ్రీ కె.రామసామి,** ఇఎ 2-306, ఆరంభ్ టౌన్‌షిప్, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్, పాపిరెడ్డి కాలనీ, చందా నగర్ ఎంటిఎస్ దగ్గర, చందా నగర్, శేరిలింగంపల్లి, హైదరాబాద్ - 500 019.

**వద్ద కూడా: శ్రీ మరియా అంటోనీ రాజా** తండ్రి శ్రీ కె. రామసామి, థామ్సన్ రీటర్స్, భవనం నెం.11, 13వ అంతస్తు, రహేజా మిన్ స్పేస్, మాదాపూర్, హై టెక్ సిటీ, హైదరాబాద్-500 050.

**వద్ద కూడా: శ్రీ మరియా అంటోనీ రాజా** తండ్రి శ్రీ కె రామసామి, నెం.51/12/6, విజయశాంతి అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్-కె2, రాజాజీ వీధి, సైదాపేట్, చెన్నై-600 015.

**వద్ద కూడా: శ్రీ మరియా అంటోనీ రాజా** తండ్రి శ్రీ కె .రామసామి, ఫ్లాట్ నెం. ఎఫ్-1, బ్లాక్ నెం.2, ప్లాట్ నెం.51, సెక్కిజార్ నగర్, జగన్నాథపురం, కుంద్రతూర్, చెన్నై - 600 069. **...ప్రతివాది**

**ఓ.ఎ.నెం. 44 ఆఫ్ 2025** కి సంబంధించిన అన్ని మెటీరియల్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వగల మరియు తగిన సూచనలు ఇవ్వబడిన న్యాయవాది ద్వారా లేదా స్వయంగా **27-06-2025న ఉ॥11.00 గం.ల**కు అట్టి క్లెయిమ్‌కు సమాధానం ఇచ్చుటకు మరియు అన్ని అట్టి ప్రశ్నలకు సమాధానం ఇవ్వగల అట్టి వ్యక్తితో వచ్చే మీ హాజరుకు నిర్ణయించబడిన విధంగా లెర్నెడ్ రిజిస్ట్రార్, గౌరవనీయ డెట్ట్ రికవరీ ట్రిబ్యునల్-III, చెన్నై సమక్షంలో మీరు వ్యక్తిగతంగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కావాలని ఇందుమూలంగా ఆదేశించబడుతున్నారు. మీరు ముందు పేర్కొనబడిన తేదీన హాజరు కానట్లయితే, మీరు లేకుండానే ఈ వ్యాజ్యం విచారించబడుతుంది లేదా నిర్ణయించబడుతుంది.

సం/- **ఎస్. అంబల్ వన్నన్**
దరఖాస్తుదారు కొరకు కౌన్సిల్

**GREATER HYDERABAD MUNICIPAL CORPORATION** GHMC
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**

కొటేషన్ ప్రకటన

**నెం. ఇఇ/ఎల్‌బిఎస్ఆర్/ఎల్‌బిఎస్‌జడ్/01/2025-26** **తేది: 19.05.2025**

పేరుపొందిన సంస్థల నుండి సీలు వేసిన కొటేషన్లు కోరబడినవి. అవి 23.05.2025న మ॥3.00గం॥ల వరకు దిగువ సంతకందారునిచే స్వీకరించబడును మరియు అవి అదే రోజు సా॥4.00గం॥లకు తెరువబడును. దిగువ ఐటెంల యొక్క పూర్తి స్పెసిఫికేషన్లు క్లారిఫికేషన్ల కొరకు కార్యాలయ వేళలలో కార్యనిర్వాహక ఇంజనీర్, ఎల్.బి.నగర్ సర్కిల్-4, జిహెచ్ఎంసి వారిని సంప్రదించగలరు. ఐటెం వివరణ : పూర్తిగా రవాణా చేయుట మరియు కార్మికుల ఛార్జీలు మొదలగువాటితో సహా 5 అడుగుల సైజు యొక్క ప్రీ కాస్ట్ కాంక్రీట్ బెంచీలు సరఫరా మరియు బిగించుట **పరిమాణం** - 1. **యూనిట్** - ఒక్కొక్కటి. మొత్తం - . **షరతులు:** 1. 23.05.2025న మ.3.00 గం.ల లోపు కొటేషన్లు స్వీకరించబడును మరియు వాటిని కార్యనిర్వాహక ఇంజనీర్, సర్కిల్-4, ఎల్.బి.నగర్ సర్కిల్-4, జిహెచ్ఎంసి కార్యాలయములో సా.4.00 గం.లకు తెరువబడును. **2.** ఎలాంటి కారణం తెలుపకుండా కొటేషన్లు రద్దు చేయుటకు కార్యనిర్వాహక ఇంజనీర్, ఎల్.బి.నగర్ వారికి అధికారం కలదు. ఇ-మెయిల్: eec4.ghmc.@gmail.com.

**సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, ఎల్.బి.నగర్ సర్కిల్-4, జిహెచ్ఎంసి**

DIPR Ro No.2134-PP/CL/Advt/1/2025-26, Dt. 19.05.2025

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-మే-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942514515 | సాయిరాం వేముల |
| 2 | జూబ్లీహిల్స్ | 103942514514 | దేగల కళ్యాణి |
| 3 | జూబ్లీహిల్స్ | 103942514176 | చలసాని ఎస్ భూషణ్ |
| 4 | జూబ్లీహిల్స్ | 103942511415 | ఎర్రగుంట దివ్య |
| 5 | జూబ్లీహిల్స్ | 103942511620 | పింగళి శరణ్య |
| 6 | జూబ్లీహిల్స్ | 103942514653 | గన్నోజు కేశవ్ |
| 7 | జూబ్లీహిల్స్ | 103942513599 | విజయ సి బెజగం |
| 8 | జూబ్లీహిల్స్ | 103942512717 | పాలకొలను మాధవీ లత |
| 9 | జూబ్లీహిల్స్ | 103942514390 | ప్రజాపత్ ఎస్ కుమార్ |
| 10 | జూబ్లీహిల్స్ | 103942514569 | గజపాగ సుశాంత్ |
| 11 | జూబ్లీహిల్స్ | 103942514612 | బ్యాగారి బాబు |
| 12 | జూబ్లీహిల్స్ | 103942514638 | శ్వేత |
| 13 | జూబ్లీహిల్స్ | 103942514632 | జి.ఎస్.గౌడ్ |
| 14 | జూబ్లీహిల్స్ | 103942514483 | సామల్ల మురళీకృష్ణ |
| 15 | జూబ్లీహిల్స్ | 103942515295 | మహ్మద్ అర్షద్ అయూబ్ |
| 16 | జూబ్లీహిల్స్ | 103942515901 | కొండ నందన్ కుమార్ |
| 17 | జూబ్లీహిల్స్ | 103942516875 | గౌలీకర్ సాయికుమార్ |
| 18 | జూబ్లీహిల్స్ | 103942516882 | మహ్మద్ ఫహీయుద్దీన్ |
| 19 | జూబ్లీహిల్స్ | 103942516873 | సయ్యద్ మన్సూర్ అక్తర్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

**సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

**బంగారు ఆభరణాలైన తనఖా ఉంచిన ఆస్తుల యొక్క ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన**

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ ఖాతాలలో తనఖా ఉంచిన బంగారు ఆభరణాల యొక్క బహిరంగ వేలం దిగువ పేర్కొనబడిన శాఖ వద్ద యాక్సిస్ బ్యాంక్ ద్వారా నిర్వహించుటకు ప్రతిపాదించబడినది. దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు హామీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు ("గోల్డ్ లోన్ సౌకర్యం") తనఖా ఉంచుటపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సౌకర్యం పొందారు. పొందిన బంగారు రుణ సౌకర్యం నిమిత్తం వారు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించుటకు రుణగ్రహీతలు / గ్యారంటార్లకు తెలుపుతూ రుణగ్రహీతలు / గ్యారంటార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేయబడినవి. రుణగ్రహీతలు/గ్యారంటార్లు చెల్లించవలసిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, బ్యాంకు వారు తనఖా ఉంచిన వాటిని స్వాధీనపర్చుకుని మరియు **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే, "ఉన్నది ఉన్నట్లుగానే", "అక్కడ ఏది ఉంటే అలాగే" మరియు "ఎటువంటి రుణబాధ్యత లేకుండా" 30 మే, 2025 (తేది)న మధ్యాహ్నం 12.30** నుండి **మధ్యాహ్నం 3.30** (వేలం సమయం) వరకు దిగువ ఆస్తి షెడ్యూలులో మరింత ప్రత్యేకంగా పేర్కొనబడిన తనఖా ఉంచిన బంగారు ఆభరణాల యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించారు.

**రుణగ్రహీతలు మరియు చెల్లించవలసిన బకాయి మొత్తం యొక్క వివరాలు**

| క్ర. సం. | శాఖ పేరు | రుణఖాతా నెంబరు | ఖాతాదారు పేరు | చెల్లించవలసిన మొత్తం బకాయి | డిమాండ్ నోటీసు తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | శంషాబాద్, హైదరాబాద్ | ***********2009 | కాసుల వెంకటేష్ గౌడ్ | 324270.85 | 26-ఫిబ్రవరి-25 | 69.4 | 65.9 |
| 2 | డాక్టర్ ఏఎస్ రావు నగర్, హైదరాబాద్ | ***********9324 | సాలిబిండ్ల జ్యోతి రాణి | 1267263 | 08-ఏప్రిల్-25 | 309.8 | 263.2 |
| 3 | ఘట్కేసర్ హైదరాబాద్ టిజి | ***********2584 | పులుకూరి క్రాంతి కుమార్ | 145093.34 | 03-ఏప్రిల్-25 | 34.9 | 30 |
| 4 | తార్నాక | ***********7055 | పుల్లి విట్టల్ గౌడ్ | 453713 | 01-అక్టోబర్-24 | 111.6 | 103.6 |
| 5 | కుత్బుల్లాపూర్, హైదరాబాద్ | ***********1582 | మహ్మద్ నజియా | 1467920 | 03-ఏప్రిల్-25 | 593.1 | 541.6 |
| 6 | ఎల్ బి నగర్, హైదరాబాద్ | ***********8040 | శ్రీను కర్రె | 605650.5 | 03-ఏప్రిల్-25 | 139.5 | 124 |
| 7 | ఎల్ బి నగర్, హైదరాబాద్ | ***********6195 | కుక్కడపు వినోద్ | 165637 | 03-ఏప్రిల్-25 | 34.8 | 34 |
| 8 | మెహదీపట్నం, హైదరాబాద్ | ***********9096 | పట్లావత్ భాస్కర్ | 117000.44 | 03-ఏప్రిల్-25 | 24.9 | 24.4 |
| 9 | హబ్సిగూడ | ***********1998 | క్యాదారి ప్రవీణ్ కుమార్ | 676686.97 | 03-ఏప్రిల్-25 | 143.8 | 130.4 |
| 10 | కాటేదాన్ టిజి | ***********1919 | మేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి | 655532 | 03-ఏప్రిల్-25 | 143.8 | 127.2 |
| 11 | గచ్చిబౌలి | ***********1410 | కునాల్ చంద్ర కమ్మిలి | 288698.3 | 03-ఏప్రిల్-25 | 62.2 | 59.6 |
| 12 | సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్ | ***********8775 | నాంపెల్లి ప్రవీణ్ | 133335.19 | 03-ఏప్రిల్-25 | 29.4 | 27.5 |
| 13 | వనస్థలిపురం హైదరాబాద్ టిజి | ***********2595 | బారెడ్డి సైదిరెడ్డి | 129693 | 03-ఏప్రిల్-25 | 27.2 | 26.6 |
| 14 | కుత్బుల్లాపూర్, హైదరాబాద్ | ***********9996 | యరాజన రమాదేవి | 104667.21 | 03-ఏప్రిల్-25 | 26.5 | 24.2 |
| 15 | పటాన్‌చెరు | ***********8636 | చట్టి నవాజ్ రెడ్డి | 68853 | 03-ఏప్రిల్-25 | 15.8 | 14.8 |
| 16 | మల్కాజిగిరి, హైదరాబాద్ | ***********1674 | బాల శ్రీనివాస్ నూరుకుర్తి | 29597 | 03-ఏప్రిల్-25 | 8.7 | 6.5 |
| 17 | మియాపూర్, హైదరాబాద్ | ***********6004 | అంబటి ఫాతిమా రెడ్డి | 324442 | 03-ఏప్రిల్-25 | 70 | 68.6 |
| 18 | సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్ | ***********3823 | ఎన్ రాజేష్ రెడ్డి | 55579 | 26-ఫిబ్రవరి-25 | 12.7 | 12.1 |
| 19 | మణికొండ టిజి | ***********2184 | ఆషిక్ ఇలాహి | 310170 | 01-ఫిబ్రవరి-24 | 66.7 | 62.9 |
| 20 | సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్ | ***********4062 | కేతిరెడ్డి జ్యోతి | 47000 | 03-ఏప్రిల్-25 | 12.7 | 10.4 |

ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా తొలగించుటకు / వేలం తేదీ మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ వారు అధికారం కలిగి ఉన్నారు. **మధ్యాహ్నం 12.30 నుండి మధ్యాహ్నం 3.30 మధ్య (సమయం)** ఆన్‌లైన్ https://egold.auctiontiger.net (ఆన్‌లైన్ అమ్మకందారు యొక్క వెబ్‌సైట్) లో నిర్వహించబడును. వివరణాత్మక నియమ నిబంధనల కొరకు, దయచేసి ఇవ్వబడిన వెబ్‌సైట్ https://egold.auction-tiger.net (ఆన్‌లైన్ అమ్మకందారు యొక్క వెబ్‌సైట్) నకు దయచేసి లాగాన్‌కండి.

**సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**